


జాతీయ **వార్త**
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com
గురువారం | 19-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 198 పేజీలు: 4 వెల : రూ.7

* పండగ వాతావరణంలో పుట్టినరోజు వేడుకలు
* ఆలయాల్లో పూజలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు
* భారీగా రక్త, అన్న, వస్త్రదానాలు
* గ్రంథాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటివేత
* జిల్లావ్యాప్తంగా ఘనంగా రాము జన్మదిన వేడుకలు
* మీకు రుణపడి ఉంటా: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



# రామ్మోహన్‌నాయుడు.. ది లెజెండ్



శ్రీకాకుళం, డిసెంబర్ 18 (వార్త): కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు.. ది లేజెండ్ అని.. తండ్రికి తగ్గ తనయుడని, తండ్రి ఆశయాలను ముందుకుతీసుకువెళుతున్న గొప్ప వారసుడని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 38వ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పుష్కరకాలంలోనే కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన రామ్మోహన్‌నాయుడు క్రమశిక్షణ మనందరికీ ఆదర్శనీయమన్నారు. 36 ఏళ్లకే కేంద్ర విమానయానశాఖ మంత్రి పదవి, ఆసియా పసిఫిక్ దేశాల సమాఖ్య చైర్మన్‌గా ఎన్నిక, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి వరుసలో కూర్చునే అవకాశం రామ్మోహన్‌కే దక్కుతుందన్నారు. కరోనా మహమ్మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్న సమయంలో అందించిన సేవలు మూడో కంటికి కూడా తెలియదని చెప్పారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంబులెన్స్‌లు, పేదలకు ఆహారం పంపిణీ, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో సిలిండర్లు ఏర్పాటు చేశారన్నారు. ఎంపీ ల్యాండ్ నిధులతో రామ్మోహన్‌నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు, శాశ్వత భవన నిర్మాణాలు ఆయన ఖ్యాతిని, కీర్తిని మరింత ఇనుమడింప చేస్తోందని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. అనంతరం 200 మందికి వస్త్రాలు అందజేశారు. అనంతరం 2000 మందికి అన్నదానం చేశారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో, కేంద్ర గ్రంథాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు మెండ దాసునాయుడు, పిసిని చంద్రమోహన్, బిర్లంగి రామ్మోహన్, పీరుకట్ల విశ్వప్రసాద్, దానేటి శ్రీధర్, మాదారపు వెంకటేష్, బోయిన గోవిందరావు, రెడ్డి గిరజ శంకర్, రెడ్డి శివన్నారాయణ, అరవల రవీంద్ర, చౌదరి బాబ్జి, అంధవరపు సంతోష్, తోనంగి వెంకన్నయాదవ్, అరవల పెదబాబు, అంబటి రాజ్యలక్ష్మీ, దొండపాటి నవీన్, అల్లు తారక్ తదితరులు పాల్గొన్నారు.





## మీకు రుణపడి ఉంటా

తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ధన్యవాదాలు తెలిపారు. తన జన్మదిన కార్యక్రమాన్ని పండగలా చేశారని, మీరందరికీ రుణపడి ఉంటానన్నారు. శీతాకాల సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలోనే ఉండిపోయానని తెలిపారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా కలిశానని, ఆయన అందించిన ఆశీర్వచనాలు మరచిపోలేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. తన తండ్రి ఎర్రన్నాయుడు ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.

**- కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి**

## క్రైం కార్నర్



### పాకివలస వద్ద

# రోడ్డు ప్రమాదం

* కారు డివైడర్‌ను ఢీకొని బైక్‌పై బోల్తా
* బైక్‌పై వెళ్తున్న ఉపాధ్యాయురాలి మృతి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 18 (వార్త):** కోట బొమ్మాళి మండలం పాకివలస గ్రామ సమీపంలో బుధవారం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయరాలు మృతి చెందింది. అక్కడ చోటుచేసుకున్న దారుణం చూసి విధి టీచరమ్మను బలికొందంటు చూసిన వారు తెగబాధపడ్డారు. టెక్కలినుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి టెక్కలి వెళ్లే రోడ్డుపై బోల్తా పడింది. సరిగ్గా అదే సమయంలో బైక్‌పై వస్తున్న మహిళను ఈ కారు ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎస్. తివేణి ఉపాధ్యాయురాలిగా టెక్కలి మండలం లింగాలపల్లి పంచాయతీ సన్యాసిపురం పాఠశాలలో పనిచేస్తున్నారు. గత ఏడాది క్రితం చిత్తూరు జిల్లా నుంచి సొంత జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆమె పిన్ని కోటబొమ్మాళి మండలం కొత్తపేటలో ఉంటున్నారు. అక్కడ బైక్‌ను పెట్టి తిమ్మాపురం బస్సుకు వెళ్లివస్తుంటారు.టెక్కలి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న కారు జాతీయ రహదారిపై టైరు పేలి డివైడర్‌ను ఢీకొంది. పల్టీలు కొడుతూ పక్క రోడ్డులో వస్తున్న స్కూటీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు సంపతిరావు త్రివేణి (31)ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఉపాధ్యాయురాలు అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది, పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని కోటబొమ్మాళి ఆసుపత్రికి తరలించారు. మృతురాలు భర్త ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. కోటబొమ్మాళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానంతో చంపేశాడు

* డీఎస్పీ వివేకానంద

**ఆమదాలవలస, డిసెంబర్ 18 (వార్త):** గాజులకొల్లివలస పరిధి వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీలో ఈనెల 15న దామోదర పద్మ(35)ను హత్య చేసిన సొండి సురేష్ అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నామని డీఎస్పీ వివేకానంద తెలిపారు. బుధవారం ఆమదాలవలస పోలీస్‌స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సొండి సురేష్ పథకం ప్రకారమే పద్మను కత్తితో ఛాతిపై పొడిచి హత్య చేశాడన్నారు. పద్మ భర్త కృష్ణ కొన్నాళ్ల క్రితం మృతి చెందాడని చెప్పారు. ఆ తరువాత సురేష్‌కు పద్మతో పరిచయం పెరిగిందన్నారు. తరచూ పద్మ వద్దకు వెళ్లి డబ్బులు తీసుకునేవాడన్నారు. పద్మ కుటుంబ పోషణ కోసం ఇంటి వద్ద కిరాణా షాపు నడిపేదని చెప్పారు. పద్మపై వేరొకరితో చనువుగా ఉంటుందని అనుమానిస్తూ సురేష్ తరచూ గొడవ పడేవాడన్నారు. పద్మను చంపాలని నిర్ణయంతో ముందస్తు పథకం ప్రకారమే ఈనెల 15వ తేదీ రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో సురేష్ ఆమె ఇంటికి వచ్చాడు. వారిద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అతను తనవెంట తెచ్చుకున్న కత్తితో పద్మపై దాడి చేసి సమీపంలో ఉన్న సంగమేశ్వర కొండపైకి పారిపోయి దాక్కున్నాడు. అతని ఫోన్‌ను ట్రాప్ చేసి ఎక్కడ ఉన్నాడన్నది గుర్తించి పట్టుకున్నామన్నారు. గతంలో వాలంటీర్‌పై వేధింపులకు గురిచేసినట్టు పోలాకి పోలీస్ స్టేషన్‌లో సొండి సురేష్‌పై కేసు నమోదై వుందన్నారు. సమావేశంలో సీఐ పి.సత్యనారాయణ, ఎస్ఐ వెంకటేష్ ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
గురువారం 19 డిసెంబర్ 2024



జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com



# జనం మెచ్చిన నేత.. రామ్మోహన్



శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 18 (వార్త):దేశం మెచ్చిన నాయకుడు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అని కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి నవీన్ (సురేష్)అన్నారు. బుధవారం శ్రీకాకుళం జిల్లాలో కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజుని పురస్కరించుకొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం ఏపీహెచ్బి కాలనీలో గల సంతోషి మాత అమ్మవారి దేవాలయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేరిట గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేపట్టి రామ్మోహన్ నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు ప్రజాసేవలో ఉండేలా చూడాలని అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని అసోసియేషన్ ప్రతినిధులు పూజలు చేశారు. అనంతరం స్థానిక బెహరా మనోవికాస కేంద్రంలో కేకును కట్ చేసి అక్కడ ఉన్న మానసిక చిన్నారులకు పంపిణీ చేసి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అక్కడనుండి స్థానిక డే అండ్ నైట్ జంక్షన్ వద్ద ఉన్న విజయశ్రీ బ్లడ్ సెంటర్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీకాకుళంలో ఉన్న పది నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఇందులో భాగంగానే శ్రీకాకుళం ఆముదలవలస పలాస ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలు, యాచకులకు కలిపి శీతాకాలం దృష్ట్యా 300 రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పైడి నవీన్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఎంపీగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కింజరాపు రామ్మోహన్ నాయుడు అనతికాలంలోనే దివంగత నేత, తన తండ్రి ఎర్రంనాయుడుకు తగ్గ తనయుడిగా పేరుగాంచారన్నారు. ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ ప్రజాపాలనను అందిస్తున్న జననేత రామన్న అని కొనియాడారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సనపల రామకృష్ణ మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలుగువాడి గొప్పతనాన్ని చాటిన యువనేత రామ్మోహన్ నాయుడు అని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తకోట శ్రీహరి మాస్టర్, ఉపాధ్యక్షులు ప్రతినిధులు సిహెచ్ చిన్నా, సనపల వరాహ నరసింహులు, సీపాన రమేష్ కుమార్, బొనిగి మధు, పేడాడ శ్రీకాంత్, విమల్, జోగారావు, తిరుపతిరావు, సదానంద, పూజారి దామోదర్, సిగిలిపల్లి వరాహ నరసింహులు, విజయ శ్రీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డోకి శ్రావణ్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లికి 'విభూది' పూజలు

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని 31వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ విభూది సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పెద్దమ్మ గుడిలో అమ్మవారికి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభూది సూరిబాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులో అత్యున్నత పదవులు అలంకరించిన సిక్కోలు బిడ్డ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని జిల్లా వాసులకు, జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల కోసం పరితపించే ఎర్రన్న బిడ్డగా రామ్మోహన్ నాయుడు ప్రజా సేవలో తరిస్తున్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సకల భక్తుల శ్రీనివాసరావు, పి ఉమామహేశ్వరరావు, జై రాము, శ్రీనివాసరావు, శంకర్రావు , సూరి, కళావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు

## 400 మందికి అన్నదానం

శ్రీకాకుళం ముద్దు బిడ్డ కేంద్ర పౌర విమాన యాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భముగా శ్రీకాకుళం ఏడు రోడ్ల జంక్షన్‌లో, డే అండ్ నైట్ జంక్షన్‌లో వరం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సుమారు 400 మందికి ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, బోయిన గోవిందరాజులు, శ్రీనివాస చక్రవర్తి, అంధవరపు రఘు, ఇప్పిలి తిరుమల రావు, కళ్యాణ్ చక్రవర్తి, కిల్లంశెట్టి శ్రీనివాస్, అంధవరపు రాఘువచ భాస్కరరావు పాల్గొన్నారు









జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**పలాస, డిసెంబర్ 18(వార్త):** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పలాస డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వాయులపల్లి సునంద అన్నారు. రెంటికోట, కేదారిపురం పంచాయతీ పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో బుధవారం వారు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో 62 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్ఐ కంచరాన ఖగేశ్వరరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వలంటీర్ కుటుంబానికి కృష్ణదాస్ పరామర్శ

**పోలాకి, డిసెంబర్ 18(వార్త):** ప్రియాగ్రహారంలో వలంటీర్ గొండ దుర్గాప్రసాద్ మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని బుధవారం మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పరామర్శించారు. మృతుడి తండ్రి అప్పయ్యని ఓదార్చారు. పార్టీపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ ముఖ్య సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, గుజ్జల తవిటయ్య పాల్గొన్నారు.

## సీసీ రహదారులు, కాలువల పరిశీలన



**రాజాం, డిసెంబర్ 18(వార్త):** రాజాంలోని 17వవార్డు ఆదర్శనగర్‌లో నిర్మిస్తున్న సీసీ రహదారులు, కాలువలను బుధవారం నగర పంచాయతీ కమిషనర్ రామప్పలనాయుడు పరిశీలించారు. కార్యక్రమంలో ఆ వార్డు ఇన్‌చార్జి పెంకి గౌరీశ్వరరావు, రేజేటి జయరాం, పరిశినాయుడు మాష్టారు, నీలన్నాయుడు, అసిరినాయుడు, నారాయణరావు, బలరాంనాయుడు పాల్గొన్నారు.

## సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు



**మందస, డిసెంబర్ 18(వార్త):** గిరిజన ప్రాంతాల్లోని సారా తయారీ కేంద్రాలపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖాధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. కొండలోగాం పంచాయతీ చాపరాయి గ్రామ పరిసర ప్రాంతాల్లో 600 లీటర్ల పులిసిన బెల్లం ఊట, 50 లీటర్లు సారాను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.బేబీ తెలిపారు. దాడుల్లో విజయవాడ ఎస్టీఎఫ్, పలాస ఏఈ ఎస్టీఎఫ్, ఇచ్ఛాపురం మొబైల్ పెట్రోలింగ్ పార్టీ, సోంపేట, నరసన్నపేట ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీకి సేవ చేస్తే గుర్తింపు తప్పదు

**పలాస, డిసెంబర్ 18(వార్త):** టీడీపీలో కష్టపడితే సముచితమైన పదవి వర్తిస్తుందని, అందుకు నిదర్శనమే గొనప నిరంజన్ అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు వంశధార డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు గొనప నిరంజన్ బుధవారం ఆమెను కలిసి తనకు పదవి దక్కేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలాస మండల తెలుగు యువత అధ్యక్షుడు కె.ఢిల్లీరావు తదితరులు అభినందించారు.




## ఘనంగా వినియోగదారుల వారోత్సవాలు

**సంతబొమ్మాళి,డిసెంబర్ 18(వార్త):** దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వినియోగదారుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో వినియోగదారుల క్లబ్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పుర వీధుల్లో భారీ ర్యాలీ జరిపారు. వినియోగదారుడా మేలుకో -నీ హక్కులు తెలుసుకో, అరికడదాం అరికడదాం-ఆన్‌లైన్ మోసాలు అరికడదాం. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశం లో హెచ్ఎం చైతన్య, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనలు, ఆన్‌లైన్ మోసాలు, కల్తీ సరుకులు, ఓటీపీపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్ , విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్ధాలు

**టెక్కలి, డిసెంబర్ 18(వార్త):** మాదకద్రవ్యాల వినియోగం జీవితాలను నాశనం చేస్తుందని సీఐ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన చిన్నకేదారి గిరిజన గ్రామంలో సంకల్పం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు, మాదకద్రవ్యాలు విరివిగా వాడడంతో జరిగే అనర్ధాలను వివరించారు. మాదకద్రవ్యాలు వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు సైతం తోడవుతాయని హెచ్చరించారు.

యువకుల ప్రవర్తన, మత్తుపదార్ధాల వినియోగంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.




## తుఫాన్‌పై రైతుల అప్రమత్తంగా ఉండాలి

**మెళియాపుట్టి, డిసెంబర్ 18(వార్త):** రానున్న మూడు రోజుల్లో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని మెళియాపుట్టి తహసీల్దార్ బి.పాపారావు సూచించారు.

బుధవారం ఆయన పెద్దపద్మాపురం, పడ్డ, డబారు, కోసమల, పట్టుపురం, చాపర తదితర గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావుతో కలిసి పర్యటించారు. రైతులను తుఫాన్‌పై అప్రమత్తం చేశారు.

వరి పైరు కోతలను 4 రోజులు పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని కోరారు. టార్పాలిన్స్ అవసరం ఉన్న రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి, తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో వ్యవ సాయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీల సుస్థిరాభివృద్ధి అందరి బాధ్యత



**వంగర, డిసెంబర్ 18(వార్త):** ప్రతి గ్రామాన్ని పేదరిక రహితంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్‌ముఖర్జీ, రాష్ట్ర అబ్జర్వర్ కె.నాగరాజు, ఎంపీడీవో లోపింటి త్రినాథరావు, పంచాయతీ ఆఫీసర్ కెల్ల రామారావు అన్నారు. గ్రామ పంచాయతీల సుస్థిరాభివృద్ధి, స్థిరీకరణ రెండో రోజు శిక్షణ తరగతులు బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలని కోరారు. సుపరిపాలన దిశగా కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశానికి పంచాయతీలే పట్టుగొమ్మలన్నారు.

కార్యక్రమంలో డిజిట్ ట్రైనింగ్ మేనేజర్ ఎస్.లోకనాథం, ఏవో కన్నబాబు, ఏటీఎం సత్యవతి, ఏపీవో మంగమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నిరుద్యోగ యువతకు కంప్యూటర్, ట్యాలీ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**పలాస, డిసెంబర్ 18(వార్త):** నిరుద్యోగ యువతకు బెంగళూరులో కంప్యూటర్, ట్యాలీ నైపుణ్యంపై ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఉన్నతి ఫౌండేషన్ ప్రతినిధి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పాస్/ఫెయిలైన 18 నుంచి 28 ఏళ్లలోపు వయసు గల అభ్యర్థులకు 35 రోజుల పాటు ఉచిత భోజన, వసతితో కూడిన శిక్షణ కల్పిస్తామన్నారు. ట్యాలీ ప్లస్ జీఎస్టీ, స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్, కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్ తో పాటు లైఫ్ ఎథిక్స్‌పై అత్యుత్తమ శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా నంతరం వివిధ సంస్థల్లో నెలకు రూ.15వేలకు పైబడిన వేతనంతో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని తెలిపారు.

ఈ శిక్షణను గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9000487 423 నంబర్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# చరిత్ర సృష్టించిన రామ్మోహన్‌నాయుడు

-ఘనంగా కేంద్ర మంత్రి పుట్టినరోజు వేడుకలు
-వాడవాడలా నిర్వహణ
-పలు ఆలయాల్లో పూజలు
-ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ
-పలు చోట్ల అన్నదానం



**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** కేంద్ర పౌర, విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదినం సందర్భంగా శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల జంక్షన్, డే అండ్ నైట్ జంక్షన్‌లో వరం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో బుధవారం సుమారు 400 మందికి ఇండియన్ రెడ్‌క్రాస్ ద్వారా అన్న ప్రసాద వితరణ జరిపారు. కార్యక్రమంలో అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, బోయిన గోవిందరాజులు, శ్రీనివాస చక్రవర్తి, అంధవరపు రఘు, ఇప్పిలి తిరుమల రావు, కళ్యాణ్‌చక్రవర్తి, కిల్లంశెట్టి శ్రీనివాస్, అంధవరపు రాఘవ, కరగాన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



**మందస, డిసెంబర్ 18(వార్త):** రాజకీయాల్లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు చరిత్ర సృష్టించారని పలువురు వక్తలు అన్నారు. మందస మండలం హరిపురంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామ్మోహన్నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రామ్మోహన్నాయుడు పేరు తెచ్చుకున్నారన్నారు. స్వర్గీయ ఎర్రన్నాయుడు వారసుడిగా జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. అతి చిన్నవయస్సులోనే కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారన్నారు. రాజకీయాల్లో యువత రాణిస్తోందనడానికి ఆయనే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికీ పంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భావన దుర్యోధన, జీకే నాయుడు, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య, కృష్ణ. తమిరి భాస్కరరావు, గువ్వాడ క్రాంతికుమార్, నవీన్‌కుమార్, మండల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో..



**పలాస, డిసెంబర్ 18(వార్త):** అతి చిన్న వయసులో చరిత్ర సృష్టించిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలను పలాస టీడీపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు కేక్ కట్ చేసి, టీడీపీ నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, మల్లా శ్రీనివాసరావు, వంకల కూర్మారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో

**సంతబొమ్మాళి, డిసెంబర్ 18(వార్త):** కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సంతబొమ్మాళిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలం నలుమూలల నుంచి తెలుగుతమ్ముళ్లు సంతబొమ్మాళి చేరుకొని స్థానిక పంచముఖంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జీరు భీమారావు, చిదపాన ధర్మార్జున రెడ్డి, రెడ్డి అప్పన్న, అట్టాడ రాంప్రసాద్, సుగ్గు శాంతిస్వరూప్, కర్రి విష్ణుమూర్తి, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పలువురు నీటి సంఘం అధ్యక్షులు, తెలుగు యువత, ఐటీడీపీ ప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లికి పూజలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన పురస్కరించుకొని 31 డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి విభూది సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పెద్దమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులో అత్యున్నత పదవులు అలంకరించిన చిక్కోలు బిడ్డ రామ్మోహన్‌నాయుడు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. జిల్లా వాసులకు, జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడాలని కోరారు. ప్రజల కోసం పరి తపించే ఎర్రన్న బిడ్డగా రామ్మోహన్ నాయుడు ప్రజా సేవలో తరిస్తున్నట్లు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సకలాభక్తుల శ్రీనివాసరావు, పి.ఉమామహేశ్వరరావు, జై రాము, శ్రీనివాసరావు, శంకరరావు, సూరి, కళావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.





**ఎల్‌ఎన్ పేట, డిసెంబర్ 18(వార్త):** ఎల్‌ఎన్ పేటలో కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు వైశ్యరాజు పాండురంగ నాధరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిపారు. ఈ సంద ర్భంగా సుమారు 400 మంది నిరుపేదలకు స్వీట్స్, దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శిమ్మ మోహనరావు, వెలుగు ఏపీఎం రవిరాజ్, సర్పంచ్ వెలమల గోవిందరావు, ఉప సర్పంచ్ పడాల చిట్టిబాబు, వైశ్య రాజు సత్యవతి, శ్రీనివాసరావు, గుడ్ల భరత్, తిరుమల రావు, శ్రీను, బొంగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**మెళియాపుట్టి, డిసెంబర్ 18 (వార్త):** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను మెళియాపుట్టిలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు జిల్లా కీర్తి ప్రతిష్టలను దేశం నలుమూలల ఇనుమడింపజేయగా, వారి ఆశయాలను ఆయన తనయుడ రామ్మోహన్‌నాయుడు మరింత ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**కొత్తూరు, డిసెంబర్ 18(వార్త):** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా బుధవారం కొత్తూరు మండల మేజర్ పంచాయతీలో టీడీపీ, జనసేన మండల నాయకులు కలిపి కేక్ కటింగ్ చేశారు. బాణసంచా కాల్చి ఘనంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కర్లేమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ నాయుడు, రాష్ట్ర కళింగ వైశ్య సంఘ సభ్యుడు పెద్దిన అమర్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ సభ్యులు చోడవరపు జోగినాయుడు, లోతుగడ్డ జనార్దన్ రావు, టొంపల తిరుపతిరావు, మునకాల సంతోష్, జనసేన నాయకులు చోడవరపు సింహాచలం, పిన్నింటి పృధ్వీ, చోడవరపు సందీప్, కొవ్వాడ రామారావు, వార్డు సభ్యుడు రామకృష్ణ, పొగిరి శ్రీనివాసరావు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఆన్ కాల్ డ్రైవర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** శ్రీకాకుళంలోని ఆర్టీసీ 1,2వ డిపోల్లో ఆన్‌కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయా డిపో మేనేజర్లు అమరసింహుడు, కె.ఆర్.యస్. శర్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 24వ తేదీలోగా శ్రీకాకుళం 1,2వ డిపోల కార్యాలయాలలో సంప్రదించాలని వారు సూచించారు. పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, బ్లడ్‌గ్రూప్ సర్టిఫికెట్ వెంట తీసుకురావాలన్నారు. అభ్యర్థులు హెవీ లైసెన్స్ పొంది 18నెలలు పూర్తవ్వాలన్నారు. వివరాలకు 9959225608, 9959225609, 7382921647, 7382917289లకు సంప్రదించాలని కోరారు.

# చట్టాలపై మైనారిటీలు అవగాహన పెంచుకోవాలి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసిాయుడు**



**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** చట్టాలు తెలియకపోవడంతో మైనారిటీలు నష్టపోతున్నారని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. మైనారిటీల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆయన శ్రీకాకుళంలోని కార్మల్ ప్రేయర్ ఫాలోషిప్ చర్చిలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో మైనారిటీలకు ప్రత్యేకంగా హక్కులు పొందుపరిచారన్నారు. వారి సంస్కృతి, భాష, గుర్తించాలని సూచించారు. కొన్ని గ్రూపుల వారు మాట్లాడే భాషను మనం ఎత్తి చూపకూడదని తెలిపారు. వీటికి సంబంధించి ఫోరంలు ఉన్నాయని తెలిపారు. అందరూ రాజ్యాంగానికి లోబడి హక్కులని, బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో జి.ఇందిరాప్రసాద్, అడ్వకేట్లు పాల్గొన్నారు.

# గరిమెళ్ల పేరుతోనే జిల్లాకు గర్వకారణం



**పోలాకి, డిసెంబర్ 18(వార్త):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాకవి గరిమెళ్ల సత్యనారాయణ పేరు జిల్లాకు గర్వకారణం కాగలదని వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా ప్రియాగ్రహారంలోని విగ్రహానికి గరిమెళ్ల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకుళం జిల్లాకు సుస్థిరస్థానం కల్పించిన గరిమెళ్ల పేరు జిల్లాకు పెడితే ఆ మహనీయునికి ఘన నివాళి కాగలదన్నారు. దీనిపై త్వరలో జిల్లా కేంద్రంలో సాహితీవేత్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. ప్రగతి సాహితీ సమాఖ్య అధ్యక్షుడు ఇలపండా గణపతిరావు మాట్లాడుతూ గరిమెళ్ల జీవిత చరిత్రను నేటి తరం తెలుసుకునేలా పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగకుమారి, ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గరిమెళ్ల పేరుతో ఉన్న విద్యాసంస్థల్లో పని చేయడం తమ అదృష్టమన్నారు. ట్రస్ట్ కోశాధికారి దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ గరిమెళ్ల జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గణపతిరావు పాడిన మాకొద్దీ తెల్లదొరతనం పాట అందరినీ ఆకట్టుకుంది.

కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగేంద్రశర్మ, ధనుంజయరావు, గోపి, గౌరీశంకర్, జీఎన్ మూర్తి, శివప్రసాద్, సాహితీవేత్తలు, అభిమానులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతో సర్వ వ్యాధుల నివారణ

**-సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 18(వార్త):** సర్వ వ్యాధుల నివారణకు ఆయుష్ మందులు ఉన్నాయని.. ఉచితంగా రోగులకు అందిస్తామని జిల్లా ఆయుష్ విభాగం సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్ అన్నారు. బుధవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో వాకర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ప్రాచీన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక ఆయుర్వేదం అని కొనియాడారు. జిల్లాలో 36 ఆయుర్వేద ఆస్పత్రులు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇంటాక్ సహాయ కన్వీనర్ వావిలపల్లి జగన్నాథనాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్ జి.ఇందిరా ప్రసాద్, సీనియర్ తెలుగు అధ్యాపకులు బొడ్డేపల్లి ప్రసాదరావు పాల్గొన్నారు.


# పేదల వైద్యానికి ప్రభుత్వ భరోసా

**-టీడీపీ సీనియర్ నాయకుడు కోండ్రు జగదీష్**

**-బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత**

**రాజాం, డిసెంబర్ 18(వార్త):** రేగిడి మండలం బూరాడ గ్రామానికి చెందిన వావిలపల్లి సత్యనారాయణ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.2,31618లు మంజూరైంది. ఈ మేరకు ఆ చెక్‌ను బుధవారం ఆయనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ కోండ్రు జగదీష్ స్వయంగా అందజేసి తన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద దృష్టి సారించి పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్య సేవలందించేందుకు పూనుకున్నారన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజానీకానికి వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఆరుగురి ఎంపిక

**పలాస, డిసెంబర్ 18(వార్త):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వహించిన అంతర కళాశాల ఖోఖో పోటీల్లో పలాస డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆరుగురు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి తెలిపారు. బాలురు విభాగం నుంచి ఎస్.గణపతి, ఎస్.ప్రదీప్, ఎస్.వాసుదేవరావు, ఎస్.వంశీ, ఎస్.చంటి, బాలిక విభాగంలో కె.దీపిక ఎంపికయ్యారన్నారు. ఈ పోటీలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి.మధును ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కొనియాడారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన




**పలాస, డిసెంబర్ 18(వార్త):** పలాస రైల్వేస్టేషన్‌లో బుధవారం చైల్డ్ హెల్ప్ డెస్క్ వారు రైలు ప్రయాణికులకు బాల, బాలికలు ఆపదలో ఉంటే 1098కు సమాచారం అందించాలని కోరారు. బాలల అక్రమ రవాణ, బాల కార్మికులపై చైల్డ్ హెల్ప్‌డెస్క్ సూపర్‌వైజర్ బాలసరస్వతి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, గంజాయిని అక్రమంగా రవాణా చేస్తే అదుపులోకి తీసుకుంటామని జీఆర్‌పీ హెచ్‌సీ సోమేశ్వరరావు, ఆర్పీఎఫ్ కానిస్టేబుల్స్ ముదిలి, లత హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలతో రైతుల అభివృద్ధి



**పోలాకి, డిసెంబర్ 18(వార్త):** ప్రస్తుత రబీ కాలంలో వాణిజ్య పంటలతో రైతులు అధికాభివృద్ధి చెందగలరని జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథస్వామి అన్నారు. బుధవారం ఆయన గొల్లలవలసలో రైతులతో మాట్లాడారు. రబీలో వేరుశనగ, నువ్వులు, మొక్కజొన్న వంటి ఆరుతడి గల వాణిజ్య పంటలు పండించాలన్నారు. ప్రస్తుత వాతావరణ మార్పులతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. యాంత్రీకరణ పద్ధతిలో పంటలు పండిస్తే, డబ్బులు ఆదా చేస్తూ మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ ఉప సంచాలకులు రవీంద్రభారతి, మండల వ్యవసాయ అధికారి చిరంజీవి, గ్రామ వ్యవసాయ అధికారి పావని, రైతులు సింహాచలం, రాజులు, సత్యం, రామారావు పాల్గొన్నారు.

## పాణిగ్రాహి వర్ధంతి సభకు తరలిరండి

**పలాస, డిసెంబర్ 18(వార్త):** శ్రీకాకుళం పరిధిలోని పెద్దపాడు వానవానిపేట కాలనీలో ఈ నెల 22వన జరగనున్న విప్లవకవి సుబ్బారావు పాణిగ్రాహి వర్ధంతి సభకు ప్రజలు తరలి రావాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం వారు మామిడిపల్లిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ సార జగన్, ఏఐకేఎంఎస్ నాయకులు జడ్డే అప్పయ్య, కర్రె అప్పారావు.. ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసి, పాణిగ్రాహి సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో రైతు కూలీ సంఘం ప్రతినిధులు వంకల కామరాజు, వంకల పున్నయ్య, మెరిపింటి రాజారావు, మెరిపిండి గంగయ్య, వంకల తవిటయ్య, పీవోడబ్ల్యు ప్రతినిధులు మడ్డు నీలమ్మ, కర్రి భారతమ్మ, మామిడి జోగమ్మ, జెడ్డే చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ముగ్గురు దొంగలు అరెస్ట్

**పొందూరు, డిసెంబర్18(వార్త):** సెల్‌ఫోన్‌లు, గ్యాస్ సిలిండర్లు దొంగతనానికి పాల్పడుతోన్న ముగ్గురు దొంగలను పొందూరు పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల పలు గృహాల్లో గ్యాస్ సిలిండర్లు, సెల్‌ఫోన్‌లు చోరీకి గురైనట్టు పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు టెక్కలి మండలం గోపీనాథపురంలో కొమ్ము కార్తీక్, గాలి వెంకటశివ, నగిరి నాగరాజులను అదుపులోకి తీసుకుని విచారించి, వారినుంచి నాలుగు సెల్‌ఫోన్‌లు, 30 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.








# ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

* రెండో రోజు కొనసాగిన జిల్లా స్థాయి పోలీసు స్పోర్ట్స్ గేమ్స్ మీట్
* ప్రతిభను ప్రదర్శించిన పోలీసులు

శ్రీకాకుళం క్రైం, డిసెంబర్18 (వార్త): ఎచ్చెర్ల జిల్లా పోలీసు ఆర్మ్డ్ రిజర్వ్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోలీసు స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ రెండవ రోజు బుధవారం ఉత్సా హంగా సాగాయి. శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో పని చేస్తున్న శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్లు, ఆర్మడ్ రిజర్వు, మినిస్టీరియల్ సిబ్బంది, హెూంగార్డు విభాగాలకు చెందిన పోలీసు జట్లు ఉత్సాహంగా ఈ స్పోర్ట్సు మీట్‌లో పాల్గొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. క్రికెట్ కబడ్డీ, వాలీ బాల్, టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, స్లో సైకిల్ రేస్, లెమెన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలతో పాటు 100, 400 మీటర్లు పరుగు, ఇతర క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఎల్ శేషాద్రి, ఆర్ఐలు ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







Printed and published and Owner by Shaik Sahid, printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Working Editor: Chowdari Pramod, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546